موضوع الخطيب: عشرحكم من مضان

الخطيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: شيخ عبدالله بن قاسم جامعي

رابط القناة : https://t.me/makkahkhutbalu

# ఖుత్బా అంశము

# రంజాన్ నెలకు గల ముఖ్య పది ఉద్దేశాలు

إن الحمد لله، نحمده ونستعينه ونستغفره، ونعوذ باهلل من شرور أنفسنا، ومن سيئات أعمالنا من يهده الله فالا مضل له، ومن يضلله فالا هادي له، وأشهد أن لا إله إلا لله وحده لا، شريك له وأشهد أن محمدا عبده ورسول

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ﴿١٠٢﴾

يَـٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمُ ٱلَّذِى خَلَقَكُم مِّن نَّفْسٍ وَٰحِدَةٍ وَخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا رِجَالًا كَثِيرًا وَنِسَآءً ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِى تَسَآءَلُونَ بِهِۦ وَٱلْأَرْحَامَ ۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا﴿١﴾

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَقُولُوا۟ قَوْلًا سَدِيدًا﴿٧٠﴾ يُصْلِحْ لَكُمْ أَعْمَـٰلَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا﴿٧١﴾

## మొదటి ఖుత్బా :-

**స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :**

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

- ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఊపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు [وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَـٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُوا۟ ٱللَّهَ] (వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) కనుక అల్లాతో భయపడండి ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి దూరంగా ఉండండి మరియు ఆయన తన దాసుల పట్ల ఎంతటి కరుణామయుడో తెలుసుకోండి. అల్లాహ్ తన దాసుల పరలోక సాఫల్యం కొరకు ఎన్నోఅవకాశాలను వారి ముందుకు తీసుకు వస్తున్నాడు అందులో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.
- ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తన గొప్ప వివేచన శైలితో తన దాసుల శ్రేయస్సు కోరి ఈ రంజాన్ మాసాన్ని తీసుకువచ్చాడు. ఈ మాసంలో అల్లాహ్ దాసులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆకలి దప్పికలను మరియు లైంగిక కోరికలనుండి దూరంగా ఉండాలి.

1. మొదటి ఉద్దేశం : అల్లాహ్ తన వివేచనా శైలితో రంజాన్ నెల ను తన దాసుల కొరకు ప్రసాదించాడు ఇలా చేయడానికి గల ముఖ్య ఉద్దేశం దాసులలో (తఖ్వా) దైవభీతి జనించాలని

అల్లాహ్ ఇలా సర్లవిస్తున్నాడు [ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُتِبَ عَلَيْكُمُ ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ] (ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది, ఏ విదంగానైతే మీ పూర్వీకులకు విధిగా నిర్ణయించబ ఉండెనో బహుశా మీరు దైవభీతిపరులై ఉంటారని!) (ఇస్లాం ప్రశ్న జవాబులు అనే వెబ్ సైట్ నుండి తీసులో బడింది)

ఈ వాక్యం ద్వారా మనకు తెలిసేది ఏమిటంటే దాసుడు ఎల్లవేళలా అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగిఉండాలి అసలు "తఖ్వా" అంటే దాసుడు తనకి మరియు అల్లాహ్ శిక్షలకు మధ్య ఒక రక్షణ గోడను నిర్మించుకోవడం, అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహిస్తూ, వారించిన పనులకి దూరంగా ఉండడం. దీని వలన మనిషి అల్లాహ్ ను ఎప్పటికీ మర్చిపోడు మరియు అదేవిధంగా ఒక ఉపవాసి కూడా అల్లాహ్ తనను చూస్తున్నాడు అనే భావనతో అవకాశం ఉన్నప్పటకీ తన కోరికలను అపి ఉంచుతాడు.

2. రెండవ ఉద్దేశం : ఉపవాసం వలన దాసుడు అల్లాహ్ అనుగ్రహాల పట్ల కృతజ్ఞత చూపుతాడు ఎందుకంటే అన్నీ అనుగ్రహాలు మన ముందు ఉన్నప్పటికీ మనిషి ఆకలి దప్పికలకు, లైంగిక కోరికలకు దూరంగా ఉండటమే అసలు ఉపవాసం. ఈ ఉపవాసం వలన మనిషికి వాటి యొక్క విలువ తెలిసి వస్తుంది కనుక ఉపవాస స్థితిలో వాటి నుంచి దూరంగా ఉండటం మూలంగా అల్లాహ్ కు కృతజ్ఞత చూపేటువంటి బుద్ధి దాసునికి ఏర్పడుతుంది.

3. మూడవ ఉద్దేశం : ఉపవాసం వలన అల్లాహ్ నిషేధించిన వాటికి దాసుడు దూరంగా ఉంటాడు. ఉపవాసం మనిషిని మనోవాంచల నుండి కోరికల నుండి. గర్వ,అహంకారాల నుండి మనసుకు కవచంగా ఉంటుంది దాని వలన మనిషిలో సత్యాన్ని స్వీకరించే స్వభావం ఏర్పడుతుంది మరియు ప్రజల పట్ల మృదువైఖరి అవలంబించే గొప్ప గుణం జనిస్తుంది. దీనికి

వ్యతిరేకంగా మనిషి ఉపవాసాలకు దూరంగా ఉండటం వలన మనిషి అనేక రకాల పాపాలకు బానిస అవుతాడు మరియు నిషిద్ధ కార్యాలకు పాల్పడతాడు.

4. నాల్గోవ ఉద్దేశం : ఉపవాసం వలన మనిషి మనసుకి మోహకోరికలపై నియంత్రణ పొందే శక్తి లభిస్తుంది ఎందుకంటే మనసులో అనేక రకాల కోరికలు జనిస్తూఉంటాయి. ఆ కోరికల నుండి ఉపవాసం మనిషికి రక్షణ కలిగిస్తుంది. ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా తెలియజేశారు ( యువకుల్లారా మీలో ఎవరైనా వివాహం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటే వెంటనే వివాహం చేసుకోండి ఎందుకంటే ఇది చెడు చూపునుండి రక్షిస్తుంది మరియు అనైతిక నుండి కాపాడుతుంది మరియు ఎవరైతే వివాహం చేసుకునే సామర్ధ్యం లేనివారు ఉపవాసం ఉండండి ఎందుకంటే ఉపవాసం మనిషి యొక్క కోరికలను దహించి వేస్తుంది.)(బుఖారి -5065)

5. ఐదవ ఉద్దేశం : ఉపవాసం నిరుపేదల కొరకు ఒక గొప్ప కారుణ్యం ఎందుకంటే ఒక వ్యక్తి ఎప్పుడైతే ఉపవాసం ఉంటాడో అప్పుడు అతనికి ఆకలి దప్పికలవిలువ తెలిసి వస్తుంది దాని వలన కలిగేటువంటి ఆలోచన ఏమిటంటే అతని ఆకలి నిరుపేదల ఆకలిని గుర్తుచేస్తుంది దాని కారణంగా అతనిలో పేదల పట్ల ప్రేమ వాత్సల్యం ఏర్పడుతుంది మరియు ఎంతో ఉన్నతంగా వ్యవహరిస్తాడు అతనిలో ధాత్రుత్వం జనిస్తుంది కనుక నిరుపేదల పట్ల కారుణ్యం ఏర్పడుడుతుంది మరియు సమాజంలో అందరూ కూడా ప్రేమను రాగంగా ఉంటారు.

6. ఆరవ ఉద్దేశం : ఉపవాసాల వలన సైతాన్ బలహీనపడి పోతాడు మరియు సైతాన్ యొక్క ప్రేరేపణ కూడా బలహీన పడిపోతుంది దాని ద్వారా పాపం తక్కువ అవుతుంది ఎందుకంటే షైతాన్ ఆదాము కుమారుడి నారాలలో రక్తంలా ప్రవహిస్తాడు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా తెలియజేశారు.(ఉపవాస కారణంగా షైతాన్ మార్గము ఇరుకైపోతుంది దాని కారణంగా వాడు బలహీన పడిపోతాడు అతని కుయుక్తులు ఏ విధంగా పనికి రాకుండా

పోతాయి అప్పుడు మనిషిలో మనసును మంచి పనుల వైపు లగ్నం చేసే బుద్ధి మరియు మనిషి పాపాలకు దూరంగా ఉండే గుణం జనిస్తుంది). (బుఖారి -2039 , ముస్లిం -2175)

7. ఏడవ ఉద్దేశం : ఉపవాస కారణంగా మనిషి అతి ఎక్కువగా దైవ విధేయతలో జీవితాన్ని గడుపుతాడు , విధేయత కనబరిచేటువంటి కార్యాలు ఎక్కువగా చేస్తాడు. ఉదాహరణకి అల్లాహ్ నామస్మరణ, ఖురాన్ పారాయణం, నమాజ్, ఈ విధమైనటువంటి ఆచరణల మూలంగా ఉపవాసి లో రంజాన్ లోనే కాకుండా వేరే దినాలలో కూడా విధేయతకు చూపేటటువంటి బుద్ధి ఏర్పడుతుంది.

8. ఎనిమిదోవ ఉద్దేశం: ఉపవాసం వలన దాసునికి ఈ రంగుల ప్రపంచంపై మరియు ప్రపంచ వ్యామోహంపై విముఖత ఏర్పడుతుంది. మరియు అల్లాహ్ దగ్గర లభించే పుణ్యఫలంపై ఆశ పెరుగుతుంది.

9. తిమ్మిదోవ ఉద్దేశం: ఈ ఉపవాస వ్రతం వలన ప్రపంచం మొత్తంలో అల్లా యొక్క ఆరాధన నెలకొంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఈ నెలలో సామూహికంగా ఉపవాసం ఉంటారు ఎంతవరకు అంటే ఉపవాసం లేని పాపాత్ములు కూడా బహిరంగంగా తినడానికి త్రాగడానికి ధైర్యం చేయరు మరియు ఆవిశ్వాసులు కూడా ముస్లింల పట్ల గౌరవంతో వారి ముందు తినరు త్రాగరు. ఈ విధంగాఒక గొప్ప ఆరాధనను ప్రపంచం మొత్తం చూసేలా, నెలకొల్పడం జరుగుతుంది.

10. పదోవ ఉద్దేశం: ఉపవాసం ద్వారా మనిషికి శారీరకపరంగా ఎన్నో వైద్య ప్రయోజనాలు కలుగుతాయి ఎందుకంటే ఉపవాసం మనిషి యొక్క (హార్ట్ బీట్) హృదయ స్పందన ను నియంత్రిస్తుంది మరియు రక్తంలో ఉన్న(కొలెస్ట్రాల్)ను హానికరమైన కొవ్వునుండి పరిశుభ్ర పరుస్తుంది, మరియు జీర్ణాశయానికి ఉపసమానాన్ని కలుగ చేస్తుంది, మరియు మనిషిని

ఉబకాయం నుంచి కాపాడుతుంది, మరియు శరీరంలో పేరుకు పోయిన టాక్సిస్ ను తొలగిస్తుంది, రక్త పోతును మరియు షుగర్ ను సమతుల్యం చేస్తుంది.

- ఇవి రంజాన్ మాసం రాకకు గల పది ఉద్దేశాలు
- ఈ రంజాన్ ఉపవశాలను ఆయనకు నచ్చిన విధంగా ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక మరియు ఆయన ఆరాధనలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.
- అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చయాత్తాపం చెందే వారిని తప్పక  మన్నిస్తాడు.

## రెండవ ఖుత్బా

**స్తోత్రం మరియు దరూద్ తరువాత**

- **మీరు తెలుసుకోండి ! అల్లాహ్ ప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లం వారి పై కరుణించుగాక ఆయన విధానం ఏమిటంటే నెలవంకను చూడ గానే ఇలా పటించే వారు [ اللّٰهمَّ أهِلَّهُ علَيْنا بالأمْن والإيمان، وَالسَّلامَةِ وَالإسلامِ، ربِّي وربُّكَ الله] (ఓ అల్లాహ్ ఈ చంద్రోదయాన్ని మా కొరకు శుభప్రదమైనదిగా, విశ్వాసముతో కూడుకున్నదిగా, ప్రశాంతమైనదిగా, ఇస్లాంతో కూడుకున్నదిగా చేయుము)  (అహ్మద్ 1/162) ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గారు ఎప్పుడు నెలవంకను చూసినా ఈ దువా ను పఠించేవారు అది రంజాన్ నెల అయినా లేక ఇతర నెల అయిన సరే కనుక మనం కూడా ఆయనకు విధేయత చూపాలి.

ఎందుకంటే ప్రత్యేకంగా ఈ దువాలు సదాచరణ కొరకు అల్లాహ్ యొక్క సహాయాన్ని అర్థించడం జరిగింది

- ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క అనుగ్రహాభరితమైన ఈ రంజాన్ మాసం ఎవరిపై అయితే వస్తుందో వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి అల్లాహ్ ఊరికే వారికి ఈ అవకాశాన్ని ఇవ్వలేదు ఈ రంజాన్ లో పూర్తిగా ఆరాధన చేస్తారా లేదా నమాజ్, రోజా, మరియు ధర్మం పై స్తిరంగా ఉంటారా లేదా  అని పరీక్ష చేయడానికి ప్రసాదించడం జరిగినది. కాబట్టి ఆరాధనలో లగ్నం అవ్వాలి  పుణ్యాల కోసం కస్టపడాలి ఎందుకంటే రంజాన్ మాసం కేవలం కొన్ని రోజుల వరకు మాత్రమే వస్తుంది తర్వాత వెళ్ళిపోతుంది మరియు మానవ దృష్టుల నుండి పాపుల నుండి జాగ్రత్త వారు అల్లాహ్ దాసులను ఆరాధన నుండి ఆపుతారు ఆరాధనను వదిలేసి అనైతిక కార్యక్రమాలు చేస్తారు.
- మన పూర్వ పండితులు (సలఫ్)  యొక్క విధానమేమిటంటే వారు హదీసు గ్రంధా లను సైతం పక్కనపెట్టి మరియు రంజా న్ ఆరాధనలో నమాజ్, రోజా, జిక్ర్, మరియు ఖురాన్ పారాయణం లాంటి ఆరాధనలో లీనమయ్యేవారు.
- ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై  అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు [ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا]  (నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)
- ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు. ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు

ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

- ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి .
- ఓ అల్లాహ్ మాకు రంజాన్ ప్రసాదించు, అందులో మాకు ఉపవాసం ఉండటానికీ మరియు తరావీ చదువుటకు నీ సహాయాన్ని చేకూర్చు మరియు మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు . ఆమీన్

سبحان ربك رب العزةعما يصفون وسلام على المرسلين والحمد لله ربالعالمين


రచన

మాజిద్ బిన్ సూలైమాన్ అర్రస్సీ

జుబైల్ పట్టణం, సౌదీ ఆరేబియ

అనువాదం

షైక్ అబ్దుల్లాహ్ జామయి

+919985414767

Abdshaik69@gmail.Com